కరీంనగర్
సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
బుధవారం 03 జనవరి 2024 12పేజీలు

## అర్హులైన వారికి గ్యారంటీగా ఆరు గ్యారంటీలు

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సూర్య-పెద్దపల్లి రూరల్



2 లో..

### పార్లమెంట్ ఎన్నికల తరువాత

## కాంగ్రెస్ సర్కార్ మనుగడ ఇబ్బందికరం

- తెలంగాణలో 8 నుండి 12 సీట్లు పక్కా
- అధ్వాన్నంగా తయారైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి
- సర్కార్ వద్ద జీతాలివ్వడానికే డబ్బుల్లేవ్
- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ సర్కార్ మనుగడ ఇబ్బందికరంగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్సెస్ రాహుల్ గాంధీ నినాదంతోనే రాబోయే పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని (మిగతా 2లో)



### తవ్విన కొద్దీ వెలువడుతున్న

## చెత్త "ఏజెన్సీ" చిత్రాలు

- ఎక్కడి చెత్త అక్కడే .. జరగని బయోమైనింగ్
- స్మార్ట్ సిటీ నిధులు చెత్త పాలు
- చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ నగరపాలక సంస్థలో స్మార్ట్ సిటీ నిధులు చెత్త పాలు అవుతున్నాయి. కరీంనగర్ లోని డంప్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా ప్రాసెస్ చేసే ప్రాజెక్టుకు రూ.16.50 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో అధికారులు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అనుమతులు ఇవ్వగా.. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, అండ్ ట్రాన్స్ఫర్ బేసిస్ పద్ధతిన బయో మైనింగ్ ప్రాజెక్ట్‌ను హర్షిత ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, దాని జాయింట్ వెంచర్ సిరి కంస్ట్రక్షన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, డి.యం. సొల్యూషన్స్‌కు కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ అనుమతి ఇచ్చారు. కానీ ఆ ఏజెన్సీ ఇంతవరకు సక్రమంగా ఎలాంటి పనులు నిర్వహించకపోగా.. చేయని పనిని చేసినట్టుగా చూపెట్టి డబ్బులు వసూలు చేస్తుంది. వీరి సంపాదన కోసమే స్మార్ట్ సిటీ పనులను అప్పగించినట్లు ఉంది. బయోమైనింగ్ పేరిట అక్రమాలకు పాల్పడుతూ అగ్రిమెంట్ ప్రకారం మిషనరీ వ్యవస్థను గాని, దానికి అనుసంధామైన వే బ్రిడ్జి ,సీసీ కెమెరాలు, తగిన విధమైన రక్షణ కల్పించకుండా (మిగతా 2లో)





## పత్రికలు ప్రజలకు వారధిగా ఉండాలి



- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధిలా ఉండాలని సూర్య దినపత్రిక ఈ లక్ష్యం నెరవేరేలా మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా (మిగతా 2లో)



### నివేశన స్థలాల రద్దు అనే

## అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- యధావిధిగానే జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు
- టీయుడబ్ల్యుజే (H-143) జిల్లా అధ్యక్షుడు బోనాల మల్లికార్జున్
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2 లో..

# పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ సర్కార్ మనుగడ ఇబ్బందికరం

(మొదటి పేజి తరువాయి)

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.మంగళవారం కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో బీజేపీ మండలాధ్యక్షులతోపాటు కొత్తగా ఎంపిక చేసిన మండల ఇంఛార్జీల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏ సంస్థ సర్వే చేసినా 80 శాతానికిపైగా ప్రజలు మోదీనే మళ్లీ ప్రధానమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగా ఈసారి ఢిల్లీకి వేసే ఓట్లన్నీ పువ్వు గుర్తుకేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ బీజేపీ 8 నుండి 12 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంటుందని చెప్పారు. దేశవ్యాప్తంగా మోదీ గాలి వీస్తోంది. ఈసారి బీజేపీకి సొంతంగా 350 రాబోతున్నాయి అని అన్నారు. ఎన్డీఏ కూటమి 4 వందలకుపైగా సీట్లు సాధించబోతోంది. మోదీ లేని భారత్ ను ప్రజలెవరూ ఊహించుకోవడం లేదు. పార్లమెంట్ ఎన్నికలైనందున తెలంగాణలోనూ ఈసారి బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ ఉంటుంది. బీఆర్ఎస్ 3వ స్థానానికి పడిపోవడం ఖాయం అని అన్నారు.పొరపాటున ఎవరైనా బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఎందుకంటే గల్లీలో, ఢిల్లీలో అధికారంలో లేని పార్టీ. ఒకవేళ ఆ పార్టీ ఎంపీలు గెలిచినా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చే పరిస్థితి ఉండదు. అదే బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రంలో మోదీ ప్రభుత్వమే ఉన్నందున, రాష్ట్రానికి రావాల్సిన నిధులతోపాటు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అదనపు నిధులను కూడా తీసుకొచ్చే అవకాశం ఉంది. కేంద్రం నుండి నిధులు రావాలంటే బీజేపీని గెలిపించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలి అని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ఉద్యోగుల జీతాల చెల్లింపులకు కూడా పైసల్లేవ్. ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడం కష్టసాధ్యమే. ఇగ కొత్త మంత్రులు ఎవరికి వారే కొత్త కొత్త హామీలిస్తున్నారు. వాటిని ఎలా అమలు చేయాలో తెలియక సీఎం సతమతమవుతున్నారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి ముఖంలో నవ్వు కన్పించడంలేదు అని అన్నారు. కేంద్రం నుండి నిధులు రావాలన్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగపడాలన్నా బీజేపీకి ఓటేయడమే మేలనే అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉంది అని చెప్పరు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, అధికార ప్రతినిధి సీహెచ్.విఠల్, కార్యదర్శి బొమ్మ జయశ్రీ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జీలు మీసాల చంద్రయ్య, మోహన్ రెడ్డి, కరీంనగర్, రాజన్న జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నివేశన స్థలాల రద్దు అనే అసత్య ప్రచారాలు నమ్మవద్దు

**- టీయుడబ్ల్యుజే (H-143) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బోనాల మల్లికార్జున్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం అందజేసిన ఇళ్ళ స్థలాలు రద్దు అనే అసత్య ప్రచారాలు నమ్మవద్దని టీయుడబ్ల్యుజే (H-143) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బోనాల మల్లికార్జున్ తెలిపారు. టీయుడబ్ల్యుజే ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినటువంటి సొంత ఇంటి స్థలం కోరిక ఇటీవల నెరవేరగా కొందరు జర్నలిస్టు సంఘాల నేతలు జర్నలిస్టుల సంక్షేమాన్ని జీర్ణించుకోలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల సంక్షేమానికి పాటు పడాలి తప్ప వారి స్వార్థ రాజకీయాల కోసం జర్నలిస్టులను ఆందోళనలకు గురి చేయవద్దని హెచ్చరించారు. నివేషన స్థలాలు అందని అర్హులైన జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం ఇళ్ళ స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల విషయంపై జిల్లా కలెక్టర్, స్థానిక ఆర్డీవో ను కలిసి చర్చించడం జరిగిందని అధికారులు సానుకూలంగా స్పందించారని...అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం జరిగితే టీయుడబ్ల్యుజే ఆధ్వర్యంలో ఆందోళనలకు కూడా వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చెరుకు గోపాల కృష్ణ, అలిమొద్దిన్, పడాల రవి కుమార్,తోట శ్రీకాంత్ వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎండీ అజీమ్, ఎండీ సలీం, టౌన్ రిపోర్టర్స్ అధ్యక్ష కార్యదర్శులు సదానందం, జన్నారం శ్రీనివాస్, రఘు ,సుధాకర్, అనిల్, వీడియో జర్నలిస్టులు సంపత్, రవి కుమార్ , నయీం, నర్సింగం, సుమంత్, కిషోర్, వినయ్, ఫోటో జర్నలిస్టు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి గ్యారంటీగా ఆరు గ్యారంటీలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

అర్హులైన ప్రతి ఒక్కరికి గ్యారంటీగా 6 గ్యారంటీలు అమలు చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం లోని సబ్బితం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభల్లో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పలువురి నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంకింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. 6 గ్యారంటీల్లో ఇప్పటికే ఆరోగ్య శ్రీ రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి అలివేణి, ఏ పి ఎం సంపత్ , సర్పంచ్ చుంచు సదయ్య, ఎంపీటీసీ మహేందర్, మాజీ సర్పంచ్ చంద శంకర్ కాంగ్రెస్ నాయకులు కందుల అశోక్ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**

మండలంలోని కమలాపూర్, తిమ్మాపూర్ గ్రామాలలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తామని లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిధి పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం ఎంత ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్ళడం జరుగుతుందని, ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందించే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగణబట్ల దినేష్, జెడ్పీటీసీ బత్తిని అరుణ, వైస్ ఎంపీపీ మహిపాల్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, సతీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్రికలు ప్రజలకు వారధిగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

సత్పతి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆమె ఆవిష్కరించారు. మెరుగైన సమాజం కోసం పత్రికలు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య బ్యూరో ఇంచార్జ్ బోనాల వెంకటేష్, హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ పరాంకుశం కిరణ్ కుమార్, విలేకరులు ఎండి రజాక్, రవీంద్ర చారి,రంజిత్ పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలే వారధులు

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారదులుగా పనిచేస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి అన్నారు. సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్‌ను ఆయన మంగళవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్ సముదాయంలో సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న సూర్య దినపత్రిక కృషిని అభినందించారు. ప్రభుత్వానికి అయినా, పత్రికలకైనా అంతిమ లక్ష్యం ప్రజా సమస్యల పరిష్కారమేనన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టడమే కాకుండా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను కూడా ప్రజలకు తెలపాలని కలెక్టర్ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డిపిఆర్ఓ దశరథం తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన కొద్దీ వెలబడుతున్న చెత్త "ఏజెన్సీ" చిత్రాలు

(మొదటి పేజి తరువాయి)

తూతూ మంత్రంగా పనులు నిర్వహిస్తున్నారు. ప్రతి పనిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అధికారులు అటువైపు వెళ్ళకపోవడం ఆలోచించాల్సిన విషయం. ఇంత జరుగుతున్న అధికారులు వారికి నోటీసులు ఇవ్వడం...దీనికి ఏజెన్సీ వారు తిరిగి పనులు ప్రారంభిస్తున్నామని చెప్పి నాలుగు రోజులు పనులు చేసి మళ్లీ నిలిపివేయడం చేస్తున్నారు. అంతర్గతంగా ఇంత జరుగుతున్న కూడా ప్రజాప్రతినిధుల, అధికారుల ఎలాంటి స్పందన లభించకపోవడం కొసమెరుపు...



## ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఖచ్చితంగా అందిస్తాం

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ ప్రజలు కోరుకున్న ప్రజా పాలన ఖచ్చితంగా అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి పట్టణంలోని 11వ వార్డు లో అభ్యయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. గడీల పాలనకు చరమ గీతం పాడిన ప్రజల ఆకాంక్షలను అమలు చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన 11 వార్డులో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి,కమిషనర్ శాంతి కుమార్, కౌన్సిలర్ లు పెరుమాళ్ళ మానస గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,మేనేజర్ ప్రశాంత్, మాజీ మార్కెట్ చైర్మన్ పురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

### స్కీముల పేరిట ప్రజలను మోసం చేయాలని చూస్తే

# కాంగ్రెస్ కు కూడా బిఆర్ఎస్ అదే గతి పడుతుంది

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరిట ప్రజలను మభ్యపెట్టి , గుస పెట్టిందని సంక్షేమ పథకాల అమలులోవిఫలమైందని , ప్రజా ప్రతినిధులు మొదలుకొని అధికారుల వరకు ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అర్హులకు నాటి బీఆర్ఎస్ సర్కార్ లో తీవ్ర అన్యాయంజరిగిందని , ఇష్టానుసారంగా , ఒంటెద్దు పోకడలతో పాలించిన బిఆర్ఎస్ నీ కడుపు మండిన ప్రజానీకం ఇంటికి సాగనంపారని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని , ప్రజల ఆశలను మమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. శనివారం నగరంలోని గీతా భవన్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అవినీతి అక్రమాలు అప్పులని ఐదేళ్లు పొద్దు గడపకుండా పాలనపై , ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు . ముఖ్యంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు స్కీం ల అమలు గందరగోళంగా ఉందని , నియమ నిబంధనలు విధివిధానాల్లో అనేక అంశాలపై అనుమానాలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన



నుండి నేటికీ ఒక్కొక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని , అలాంటప్పుడు రేషన్ కార్డు ఆరు గ్యారంటీ పథకాలకు ఏ లా ప్రామాణికం చేస్తారు..? రేషన్ కార్డుల లేకుండా ఆరు గ్యారంటీలను ప్రజలకు ఇవ్వడం సాధ్యమవుతుందా సాధ్యం కాదా అనే విషయం కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. నామ్ కే వాస్తే దరఖాస్తులను స్వీకరించడం చూస్తుంటే ఇది కచ్చితంగా ఎంపీ ఎలక్షన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామాగా కనిపిస్తోందని విమర్శించారు. రైతు భరోసా పై క్లారిటీ లేదు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అంశాలపై క్లారిటీ లేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పేదలకు గత తొమ్మిది సంవత్సరాలుగా ఒక్క ఇల్లు కూడా రాలేదని , గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి ఇస్తామని గొప్పలు చెప్పి అప్లికేషన్లు ప్రజల నుండి తీసుకొని చేతులు దులుపుకుందన్నారు. గృహలక్ష్మి దరఖాస్తులన్నింటికీ మోక్షం కల్పించాలని, పేదలకు నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు .గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని వాటిని పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు . 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లుల కోసం గృహ జ్యోతి పథకం ఏ విధంగా అమలు చేస్తారు.? అద్దెకు ఉంటున్న వారి కుటుంబాలకు ఎలా వర్తింప చేస్తారో స్పష్టం చేయాలన్నారు. చేయూత పథకం ద్వారా అర్హులైన అందరికీ పెన్షన్లు అందించాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల పై జరగబోయే ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ హడావిడి చేస్తుందని , ప్రజలను అయోమయానికి గురి చేస్తుందన్నారు . పేద మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్కు పడుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు స్కీం లపై ప్రజల పక్షాన బిజెపి నిరంతర పోరాటం చేస్తుందని, అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడురాజేంద్రప్రసాద్ , జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ , కార్పొరేటర్ దురిశెట్టి అనుప్ , కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యుడు , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, గాజే రమేష్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఏన్నం ప్రకాష్ , బండ రమణారెడ్డి నాగసముద్రం ప్రవీణ్ , పాదం శివరాజ్ , పొన్నాల రాము, తోట అనిల్, వాసు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలి

### - అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అభయహస్తం 6 గ్యారంటీ పథకాల ద్వారా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పేదలు లబ్ధి పొందేందుకు చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.మంగళవారం కరీంనగర్ పట్టణంలోని ఖాన్ పూర, అశోక్ నగర్ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమమును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని ఆయన తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాంపల్లి శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థి ఎంపిక,

**సూర్యకరీంనగర్ రూరల్**



కరీనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థిని సాయి హర్షిని రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల, ప్యారాడైజ్ విద్యా సంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థినిలు 23 డిసెంబర్ న లిటిల్ పార్క్ క్రికెట్ గ్రౌండ్, రాంనగర్, కరీంనగర్ లో జరిగినటువంటి జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలికల క్రికెట్ ఎంపిక పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో భాగంగా శ్రీహర్షిని (9వ తరగతి) విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు భద్రాద్రి, కొత్తగూడెంలో 25 డిసెంబర్ న జరిగాయని. ఇందులో భాగంగా శ్రీహర్షిని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ సాయినాథ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ రామ సాయి శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం , కాలనీ వాడలు అయోధ్య రామ్ కి జై.. జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగాయి. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు, శ్రీరామ చిత్రపటాలు ,కరపత్రాల కు శ్రీ రామ సాయి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున వేద పండితులు శ్రీ తిరునగరి చక్రధర స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ మహిళల మంగళహారతుల తో, చప్పులతో , రామ భక్తుల కీర్తనాలతో కాలనీలోని పలు ప్రాంతాల మీదుగా అక్షింతలతో శోభాయాత్ర , ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమం



కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్, దేవాలయ కమిటీ ప్రతినిధులు సిరిపురం శ్రీనివాస్ , శంకర్ శర్మ , సుధాకర్ రెడ్డి, దామోదర చారి , వకులాభరణం శ్రీధర్ ,కొత్తూరి శ్రీనివాస్, చిందం అంజి, జస్వంత్, స్థానిక మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన గౌడ సంఘం నాయకులు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలంలోని మన్నెం పల్లి గ్రామంలో మంగళవారం ప్రజాపాలన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రాములు గౌడ్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.



## అపోలో రీచ్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**సూర్యకరీంనగర్ రూరల్**



స్థానిక తీగలగుట్టపల్లిలోని అపోలో రీచ్ ఆస్పత్రిలో వైద్య బృందం అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల డాక్టర్ నాగ సతీష్ మాట్లాడుతూ మల్యాల మండలానికి చెందిన పోచంపల్లి రాజ మల్లయ్య అనబడే 68 సంవత్సరాల వృద్ధుడు గత కొంతకాలంగా చాతిలో నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్న సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్లోని కార్డియో తురాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ సంతోష్ దంగేటి సంప్రదించగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తన గుండెలోని ప్రధాన రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోవడం జరిగిందని పి.టి.సి.ఏ స్టెంటింగ్ ద్వారా ఫలితాలు అంతగా ఆశాజనకంగా ఉండవని ఓపెన్ హార్ట్ సర్జరీ అనగా సి.ఏ.బి.జి. సిఫార్సు చేయడం జరిగిందన్నారు. రోగి యొక్క వయస్సు దృష్టియా మొదట కుటుంబ సభ్యులు సి.ఏ.బి.జి లాంటి పెద్ద సర్జరీలకు రోగి యొక్క చాతిని పూర్తిగా కత్తిరించి, తెరిచి గుండెపై నిర్వహించే బైపాస్ గ్రాఫ్టింగ్ కు గల కొన్ని అనివార్యమైన దుష్పరిణామాలు వైద్య పరంగా ఉన్న ఎడల రోగికి కుటుంబ సభ్యులు సుముఖత ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించడానికి తెలుపలేదు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ దంగేటి గారు మిక్స్ (మినిమల్ ఇన్వాసివ్ కార్డియోతురాసిక్ సర్జరీ) ద్వారా చాతిపై చిన్నపాటి కోతతో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. డిసెంబర్ 23న శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించగా రోగి పూర్తిగా కోలుకోని ఈనెల 2న డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. గుండె వైద్యానికి సంబంధించి ఉత్తర తెలంగాణలో అగ్రగామి అయిన అపోలో రిచ్ హాస్పిటల్ కాలం సాంకేతికతతో పోటీపడుతూ ఎప్పటికప్పుడు అత్యున్నత వైద్య విధానాలు, రోగికి ఆర్థికంగా అందుబాటులోకి ఉంచడం జరుగుతుందన్నారు, సి.టీ.వీ.ఎస్ అండ్ మిక్స్ సర్జన్ డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాలకే పరిమితమైన మరియు దేశవ్యాప్తంగా అతికొద్ది మంది మాత్రమే నిర్వహించగలిగిన మిక్స్ టెక్నిక్ ద్వారా సి ఏ బి జి కరీంనగర్ లాంటి రెండవ తరగతి పట్టణాలలో కూడా అపోలో రీచ్ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

# ప్రజా పాలన దరఖాస్తును ప్రతి ఇంటికి ఒకటే సమర్పించాలి

## -జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష

**సూర్య -కోరుట్ల**

ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రతీ ఇంటికి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని, ప్రతీ ఇంటికి ఒకటే దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.మంగళవారం కోరుట్ల పట్టణంలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో, మండలంలోని ఐలాపూర్ గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాలలో భాగంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తు ఫారంను స్వీకరిస్తున్న పద్ధతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి డిసెంబర్ 9 న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వైద్య ఖర్చులకు 10 లక్షల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా 5 గ్యారెంటీలకు గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు గ్రామాలు, పట్టణాల్లోని అర్హులైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి ప్రభుత్వమే ఉచితంగా గ్రామ పంచాయతి, మండల, మున్సిపల్ అధికారుల ద్వారా సరఫరా



చేయడం జరుగుతున్నదని తెలిపారు. అట్టి దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు, అధార్ కార్డ్ జిరాక్స్ లు మాత్రమే జత చేసి అట్టి ఫారాన్ని పూర్తిగా నింపి కేటాయించబడిన కౌంటర్లలో సమర్పించాలని వివరించారు. గ్రామాలు, పట్టణాలు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలోనే కాకుండా ఈ నెల 6 వరకు స్థానిక పంచాయతి కార్యదర్శులకు, మున్సిపల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఇచ్చిన దరఖాస్తుకు రశీదు పొందాలని దరఖాస్తు దారులకు తెలిపారు. ఈ అంశాలకు సంబంధించిన దరఖాస్తులే కాకుండా రేషన్ కార్డు, భూ సమస్యలు, ఇతర ఎలాంటి సమస్యలైన దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్లలో అందజేయవచ్చని అన్నారు. ఈ ధరఖాస్తులన్నింటిని ఆన్ లైన్ లో పొందుపరిచి అర్హులైన లబ్దిదారులకు వంద రోజుల్లో లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. చిట్ట చివరి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించడానికి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే గ్రామలు, పట్టణాల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 190 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా సుమారు 2 లక్షల 85 వేల హౌజ్ హెూల్డ్స్ ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 1లక్ష లక్ష 35 వేల 500 అప్లికేషన్లు పంపిణి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని దరఖాస్తు దారుడు ఇచ్చిన ధరఖాస్తునకు రశీదు అందజేయాలని అన్నారు. ఆయా ప్రాంతాలలో పరిశీలించిన కేంద్రాలలో ఆర్డిఓ రాజేశ్వర్, డి.పి.ఓ దేవరాజ్, మైనింగ్ సహాయ సంచాలకులు విజయ్ కుమార్ రాథోడ్, ఆర్ అండ్ బి ఈ.ఈ. శ్రీనివాస్, , మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ,సర్పంచ్ పిడుగురాధ సంగయ్య , కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం.. పోలీసుల విధి..

### - పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆపదలో పోలీస్ స్టేషన్ లకు వచ్చే బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల ప్రథమ విధి అని దానికోసమే ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పోలీసులకు సూచించారు. మంగళవారం జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్ లో రికార్డ్స్ భద్రపరచుట, 5%ూ% అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన కాలనీల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ట్రాఫిక్ ఎస్.ఐ రామచంద్ర%శీ%, సిబ్బంది పాల్గొన్నారు

## షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం

**సూర్య జగిత్యాల అర్బన్**

వైష్ణవి జూనియర్ కళాశాల లో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాల లో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ వలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పి. తిరుపతి ఎన్నిక

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (711) జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్. తిరుపతి పోతరవేణి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డాక్టర్.పి.తిరుపతి చరిత్ర జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ లెక్చరర్ల పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించుటకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల తోటి లెక్చరర్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## కోరుట్ల పట్టణ 13వ వార్డులో ప్రజాపాలన

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ 13వ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని మిగతా గ్యారంటీలను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా స్వీకరిస్తూ త్వరలోనే అమలు పరుస్తామని కావున అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం పాటుపడే పార్టీ అని కొనియాడారు.ఈకార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్ తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మున్సిపల్ అధికారులు,ఆర్పీలు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రం సీడర్ సాగు విధానాన్ని పరిశీలించిన అధికారులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో బత్తిని సతీష్ వరి పంట నేరుగా డ్రం సీడర్ నీ ఉపయోగించి వరి సాగు చేయు విధానాన్ని మండల వ్యవసాయ అధికారిణి వినీల, విస్తరణ అధికారి నాగరాజు మంగళవారం సందర్శించారు, ఈ విధానం లో పంట సాగు మెళకువలు రైతుల కి వివరించారు.








## భాజపా పట్టణ అధ్యక్షునికి సన్మానం

**సూర్య,కోరుట్ల టౌన్**

పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా నియమించబడిన బింగి వెంకటేష్ ను మంగళవారం కోరుట్ల పట్టణ పద్మశాలి నాయకులు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. జగిత్యాల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలిలు రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, మనం ఐక్యంగా ఉంటే మరిన్ని పదవులు మనం చేపట్టగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటుక ప్రకాశ్, చాప కిశోర్, ఆడెపు మధు, ఎంబేరి నాగభూషణం, జక్కుల జగదీశ్వర్, గడ్డం మధు, రుద్ర సుధాకర్, జిల్లా ధనుంజయ్, చిరుమల్ల ధనంజయ్, గుండేటి రాజశేఖర్, జిందం లక్ష్మినారాయణ, జక్కుల ప్రసాద్, గుంటుక ప్రసాద్, ముల్క ప్రసాద్, అందె రమేశ్, కైరంకొండ రాజగంగాధర్, ఎక్కల్ దేవి నవీన్, భీమనాతి రమేశ్, బాలే అజయ్, బాలే ఆదినారాయణ, ఆడెపు నరేశ్, కస్తూరి జ్ఞానేశ్వర్ తదితరులు అభినందించారు.

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో కెపిఎస్ విద్యార్థిప్రతిభ

**సూర్య,కోరుట్ల టౌన్**



ఇటీవల డిసెంబర్ 28 నుండి 30 వరకు కేరళ రాష్ట్రం యందు గల సెయింట్ జోసెఫ్ కొడెన్ చెర్రీ ,కోజికోడ్ స్టేడియం యందు జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించగా తెలంగాణ జట్టు తరఫున కెపిఎస్ విద్యార్థి వనజ పాల్గొనడం గర్వకారణంగా ఉందని స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు.ఈ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో గెలవడం జరిగింది జట్టు సభ్యులందరికీ మెడల్స్ సర్టిఫికెట్,మెమొంటోలతో సత్కరించడం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న కెపిఎస్ విద్యార్థి వనజను స్కూల్ ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేష్ అధ్యాపక బృందం,పిటి శంకర్ మెమొంటో ,మెడల్స్ తో ఘనంగా సత్కరించడం జరిగింది.కెపిఎస్ విద్యార్థులు అకాడమిక్స్ తో పాటు క్రీడలలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం చాలా గర్వంగా ఉందని స్కూల్ యాజమాన్యం తెలియజేశారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

**సూర్య మేడిపల్లి/బీమారం**

మండలంలోని మన్నేగూడేం గ్రామ మాజీ సర్పంచ్ తేలు నరేష్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రోజు కేక్ కట్ చేసి తన పుట్టిన రోజు వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల పేద కుటుంబాలతో జరుపుకొన్నారు.అనంతరం బీమారం మండల కేంద్రములో ఈర్ల అలేక్య నిరుపేద కుటుంభానికి 5000ల రూపాయలు,వెంకట్ రావుపేట్ గ్రామంలో నెల్లుట్ల ప్రవలిక కుటుంభానికి నిత్యావసరాల సరుకులు,గోవిందారం గ్రామంలో గాజోజి నర్సయ్య,గంగవ్వ కుటుంభానికి 5000ల రూపాయల ఆర్థిక సహాయం అందించాడు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలు తేలు నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువకులు రవి, నరేష్, ప్రశాంత్, సంజీవ్, వినయ్, నరహరి, భుమేష్, వేణు, సయ్యద్, కిరణ్,అరుణ,ప్రేమ,ప్రదీప్,చందు,నారాయణ,శేకర్ లు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే ప్రజా పాలన

## -అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలి. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాంగ్రెస్ పాలనలో ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చామని అందులో భాగంగానే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలుచేయనున్న ఆరు గ్యారంటీ పథకాల ప్రయోజనాలను అర్హులైన పేదవారందరికీ వర్తింపజేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ ఆవరణల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించి గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.అనంతరం సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు అందుతాయని అర్హులైన వారు తప్పనిసరిగా గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ముందుగా గ్రామాల్లోని నిరుపేదలందరికీ 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అదేవిధంగా స్థానిక



ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించాలని ఆయనే కోరారు.గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబం దరఖాస్తులు చేసుకునే బాధ్యత ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులదేనన్నారు.జనవరి 6 వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆరు గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామన్నారు. మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని హుస్సేన్ మియా వాగు పరివాహ ప్రాంత రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. హుస్సేన్ మియా వాగులోకి నీటినీ విడుదల చేసి పంటలు కాపాడుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి , వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, సర్పంచ్ లు ఆడేపు శ్రీదేవి రాజు, అరెల్లి సుజాత రమేష్, కాసం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు మాదాసి సువర్ణ చందు, సుంకం నిర్మల మల్లారెడ్డి, జెట్టి దేవన్న, తాహాసిల్దార్ జాహేద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన్ చారి, ఏఓ నాగార్జున, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్,నాయకులు ఎండి సజ్జు, బంగారు రమేష్, అల్లం దేవేందర్, మాదాసి సతీష్,ఎండి ఖలీముద్దీన్, బాలే సమ్మయ్య, అటికం శంకర్ గౌడ్, పనాస మల్లయ్య, పొట్యాల మొండయ్య,సుఖేందర్ రెడ్డి, కరుణాకర్, గాజుల మోహన్, గీస రాజు, శ్రీనివాస్ , కల్వల శ్యామ్,వార్డు సభ్యులు,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## స్థానికత ఆధారంగా బదిలీలు చేపట్టాలని ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు వినతి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సందర్భంగా స్థానికత ఆధారంగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం 317 జీవో ఆధారంగా స్థానికతను విస్మరించి క్యాడర్ వారీగా సినీ క్లారిటీ తో నూతన జిల్లాలకు బదిలీలు చేస్తారని దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. మీ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళ్లి వచ్చే మే నెలలోపు మా సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని ఎమ్మెల్యే విజయ రమణారావు ను కోరారు. స్థానికత ఆధారంగా తమ సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శాలువాలతో ఎమ్మెల్యే విజయరమణారావును ఘనంగా సత్కరించారు.

## మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య మంథని**



నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంథని డివిజన్ నూతన ఎలక్ట్రానిక్ మీడియా కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులుగా జంజర్ల శంకర్, అధ్యక్షులుగా పినగాని శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిమెల్ల సంతోష్ లను, ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఉపాధ్యక్షులుగా మాచిడి కిరణ్, కోశాధికారిగా మాచీడి రాజేంద్ర ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా రావికంటి సతీష్, కార్యవర్గ సభ్యులుగా మూగ శ్రీకాంత్, శివ ప్రసాద్, తూర్పాటి రాము, మాచీడి ప్రదీప్ గౌడ్, పెరుగు రాకేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రజా పాలన గ్రామసభల వద్ద సదుపాయాలు కల్పించాలి.

### - నిర్వహణ తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రజా పాలన గ్రామ సభల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించి కౌంటర్ల వద్ద ప్రజలకు కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు, ఎన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచారు, దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు, సిబ్బంది ప్రజలకు సహాయం అందిస్తున్నారు, తాగునీరు, నీడన కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు ఉన్నాయా వంటి అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు గురించి అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని, రెవెన్యూ సంబంధిత అంశాలు అంటే ఏ అంశాలపై నైనా ప్రజలు ప్రజాపాలన సభల్లో అధికారులకు అర్జీలు అందించవచ్చని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని, దరఖాసుదారులు ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామ సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, గ్రామ సభలో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, స్థానిక సర్పంచులు ఓరుగంటి కొమురయ్య గౌడ్, అరెల్లి సుజాత, తాహాసిల్దార్ జహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, ఏఓ నాగార్జున, ఏపీవో మంజుల, ఏ ఈ ఓ లు రమేష్, రాజు ,పూర్ణచందర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**సూర్య ముత్తారం**



తెలంగాణ రాష్ట్ర ఐటి శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం ముత్తారం మండలం సీతంపేట గ్రామ పంచాయతీ ప్రజా పాలన కార్యక్రమలో గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ దరఖాస్తులు ప్రతీ ఒక్కరికీ అధికారులు అందుబాటులో ఉంచాలని ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామన్న ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత శ్రీదర్ బాబు కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అందులో భాగంగానే రెండు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి వారంలోనే రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమలు చేశామనీ అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారంటీలకు ప్రతి కుటుంబం నుండి లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగానే ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. సీతంపేట గ్రామపంచాయతీలోని కుటుంబ సభ్యులు వారి వివరాలు దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి ఒక్క అంశాన్ని చూసి దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు అందజేసియాలి. అధికారుల నుండి ఇచ్చే దరఖాస్తు రశీదును భద్రంగా దాచుకోవాలని దరఖాస్తులతో పాటు ఆధార్, రేషన్ కార్డును పొందుపరచాలనీ, రేషన్ కార్డులు లేని వారు నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు కూడా చేసుకోవాలని అందుబాటులో లేని వారు. కూడా మీ బందువుల రూపంలో ధరఖాస్తు పంపించవచ్చని ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, ఎంపీఓ వేణుమాధవ్, ఏపీవో దయామని, కాంగ్రెస్ నాయకులు పర్వతాలు, గంగుల కుమార్, సదయ్య, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం లోని అందుగులపల్లి గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు అయోధ్య రాముల వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఏళ్ల చరిత్ర గల అయోధ్య లో నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవ దశలో గ్రామంలోని కుటుంబాలకు రాముల వారి అక్షింతలు పంపించగా ప్రతి ఇంటికి అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కారే శారదా- శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఇట్యాల లక్ష్మయ్య,ఇట్యాల అనిల్,సిలారపు అనిల్, హరీష్,దామ అనిల్, సదయ్య, కేశవేణి హరీష్,నక్క సంతోష్, అడవాల రమేష్, పింజర్ల పవన్, పింజర్ల హరీష్,నక్క రాజేష్, ఆరె గణేష్, సిద్ధగట్టయ్య లు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా అధికారులు పనిచేయాలి

### - ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్

**సూర్య ముత్తారం 02**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామములోని ప్రతి ఒక్క పేద కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని ముత్తారం ఎంపీపీ జక్కుల ముత్తయ్య అన్నారు. సీతంపేట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఉదయం ఎనిమిది గంటలకు గ్రామ సర్పంచ్ పులిపాక నాగేష్ తో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి లతో కలిసి ఆయన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబ సభ్యులు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అలాగే సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ముందుగా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు అవుతాయని, అమలయ్యేలా మేము అధికారులతో మాట్లాడి పేదవారికి ఆ పథకాల అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, ఎంపీఓ వేణుమాధవ్, హెడ్ కానిస్టేబుల్ సురేందర్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, వార్డు సభ్యులు వివిధ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతుల వరి ధాన్యంలో కటింగ్ లేకుండా చూస్తాం.

**- అధికారులు ఇసుక లారీలపై కొరడా ఝులిపించాలి. - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రైతులు పండించే యాసంగి వరి ధాన్యము నుండే కొనుగోలు కేంద్రాల్లో గింజ కటింగ్ లేకుండా చూస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని శివ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆరుగాలం కష్టపడి పండించిన రైతులు కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం కటింగ్ ద్వారా తీవ్రంగా నష్టపోయారన్నారు. యేసంగి పంట నుండి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూస్తామన్నారు. అదేవిధంగా మిల్లర్లకు సైతం సమస్యలు ఉంటే మంత్రుల ద్వారా,ప్రభుత్వం ద్వారా పరిష్కరించుకోవాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు కూడా ఉంటాయన్నారు. అధికారులు ఇసుక లారీలను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక తాహసిల్దార్ జహెద్ పాషా, స్థానిక ఎస్సై శ్రీనివాస్, మైనింగ్ అధికారులకు సూచించారు. అధికారులు ఎట్టి పరిస్థితిలో లారీలలో తరలి వెళ్తున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నరు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని గత ప్రభుత్వం ఆరు పడకల ఆసుపత్రిగా కుదించిందని, యధావిధిగా 30 పడకల ఆసుపత్రిగా వైద్య సేవలు అందించాలని సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేశానన్నారు. త్వరలోనే ప్రజలకు 30 పడకల ఆసుపత్రిలా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను శ్వేత పత్రం ద్వారా ప్రజలకు వివరించామని, ఆదాయాన్ని సమీకరించుకొని ఆరు గ్యారెంటీ పథకాలను మాట తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ముంగిట్లోకే పాలన తెచ్చిందని అందుకు ఉదాహరణే ప్రజాపాలన కార్యక్రమమన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎల్లవేళలా తన వంతు కృషి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్. మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఎంపీటీసీ రావి సదానందం, నాయకులు ఎండి సజ్జు, బంగారు రమేష్, అల్లం దేవేందర్, మాదాసు సతీష్, పొట్యాల మొండయ్య, బాలె సమ్మయ్య,రానవేన శ్రీనివాస్, పోచాల సదానందం, రామిడి తిరుపతిరెడ్డి, అటికం శంకర్ గౌడ్, మొగిలి సదానందం, ఎండి కలిముద్దీన్, పనాస మల్లయ్య, మేడి అశోక్ గౌడ్,రానవేన క్రాంతి, సబ్బని రాజమల్లు,సొన్నాయి టెంకం శివరామ కృష్ణ, రానవేన రవి, గీస రాజు, కలువల శ్యామ్, గోలి సుధాకర్, గాజుల మోహన్, మహిళలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్**

**సూర్య జగిత్యాల**



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పట్టభద్రుల టీ ఆర్ టీ ఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు నిధులు నియామకాల్లో వివక్షపై అవగాహన పెంపొందించి, తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరం అవుతాయని భావిస్తే మరిన్ని పెరిగిపోయాయన్నారు. విద్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన సిబ్బంది, మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం దశాబ్ద కాలంగా ప్రజలను ఓటర్ల రూపంలో చూశారని, ఆంగ్ల మాధ్యమంలో ఉచిత నిర్బంధ విద్య కేవలం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులు లేరని క్రమబద్ధీకరణ పేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించారు.సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించారని, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసి ఖాళీలను భర్తీ చేస్తమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్,వైద్యులు డాక్టర్ టి.లక్ష్మినారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయిని విజయానంద రావు, బోల్లే చిన్నయ్య, బేతి సాయి కృష్ణ, రాష్ట్ర కార్య దర్శి సునావత్ అంబాజి నాయక్, నాయకులు బీమా పవన్ కుమార్, శేఖర్, కర్ణకర్, నాగేశ్వర్ ,శ్రీనివాస్ రాజ్ కిషోర్, సతీష్ , రవీందర్ ప్రవీణ్,లింగమూర్తి,శ్రావణ, రమేష్, లక్ష్మి నర్సయ్య,బలరాం, హరి కృష్ణ , వెంకట రమణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగ్యారెంటీల దరఖాస్తుల్లో.... బ్యాంకు అకౌంట్ అడగకపోవడంలో అంతర్యమేమిటి

**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అభయహస్తం, ఇందిరమ్మ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరుగ్యారెంటీల సంక్షేమ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు, రేషకార్డు జతపర్చుతన్నారని, కానీ ప్రభుత్వం దరఖాస్తు ఫారంలో బ్యాంకు అకౌంట్ నెంబర్ కోసం ఎలాంటి సమాచారం అడగకపోవడ్డములో అంత్యర్యమేమిటని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. ప్రభుత్వం దరఖాస్తు ఫారంలో బ్యాంకు అకౌంట్ గురించి ఎందుకు అడగలేదని..ప్రజలు సందేహపడుతున్నారు. బ్యాంకు అకౌంట్ కోసం మళ్లీ గ్రామసభలు నిర్వహిస్తారా అని అన్నారు. ఇప్పుడున్న డిజిటల్ యుగంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం బ్యాంకు అకౌంట్ లేకుండా లబ్ధిదారులకు ఎలా సంక్షేమ పథకాల డబ్బులు చెల్లిస్తారని అన్నారు. ప్రభుత్వ తీరుతో ప్రజలు ఆగమవుతున్నారని, ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు బైరం పద్మయ్య, టీఎన్జీఓ మాజీ అధ్యక్షుడు హైమద్, దూలం సంపత్ గౌడ్, సాయికృష్ణ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమం

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా ఘన్ముకుల గ్రామంలో "ప్రజా పాలన" కొనసాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని దరఖాస్తు ఫారం లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. గ్రామ పాలన కార్యక్రమానికి వచ్చిన అధికారులకు, గ్రామ ప్రజలకు సహాయకరంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రషాద్, నాగిడి రాంరెడ్డి, మిర్యాల సమ్మిరెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, పెండ్యాల సంపత్ రెడ్డి, నశిరోద్దీన్, సుకాసి చంద్రయ్య, గాజుల సంపత్, గాజుల శ్రీనివాస్, బొంగోని వీరేశం తదితరులు పాల్గొన్నారు. కాగా మంగళవారం ప్రజా పాలన దరఖాస్తుల వివరాలు మండలాల వారిగా ఇప్పలపల్లిలో 295, కనపర్తిలో 380, ఘన్ముకులలో 1092, హిమ్మత్ నగర్ లో 385 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**- కలెక్టర్ ముజామిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పేషెంట్ల రిజిస్ట్రేషన్ కౌంటర్లు పెంచి వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ఉన్న ప్రసూతి ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, పోస్ట్ ఆపరేటివ్ వార్డు, వివిధ బ్లాక్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పేషెంట్ లకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని కలెక్టర్ అన్నారు.ఆసుపత్రిలో పేషంట్ల రిజిస్ట్రేషన్ వద్ద ఎదురు చూస్తున్న రోగుల సంఖ్య అధికంగా ఉండటంతో అదనపు కౌంటర్ ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలో మందుల డబ్బాలను ఫార్మసి స్టోర్ లో భద్రపర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లు, వారి సహాయకులతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలని, వారితో ఓపికగా వ్యవహరించాలని , మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని పన్నెండవ వార్డు వెంకట్రావుపెట్ శివారులో యాదవుల ఆధ్వర్యంలో ఘనంగా మల్లన్న కళ్యాణం, నాగవెల్లి పట్నాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మట్లాడుతూ ప్రతీ సంవత్సరం షష్టి మాసం డిసెంబర్ నెల ఆకరి వారం నుండి జనవరి మొదటి వారంలో మల్లన్న కళ్యాణం మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆదివారం కళ్యాణం జరుపుతమని, సోమవారం బోగి తిరిగి, అన్నదానం కార్యక్రమాన్ని నిర్విస్తమని అలాగే మంగళవారము రోజూనా నాగవెల్లి జరిపి, తదుపరి అగ్ని గుండాల కార్యక్రమము నిర్విస్తమని అన్నారు. ప్రజలందరూ క్షేమంగా ఉండాలని మల్లన్న కళ్యాణం రోజూ సంఘ సభ్యులందరూ ఇంటి ఇంటికి బోనం నెత్తిన పెట్టుకొని అ మల్లన్న దేవునికి ముడుపులు చెల్లించు కుంటారు, అనంతరం నాగవెల్లి రోజూ మా గండాలు అన్ని తప్పించాలని అగ్ని గుండంలో నుండి నడుస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షు లు గోపినవేని లక్ష్మణ్, రాజగంగారం,రమేష్ యాదవ్, సంగనారాయ ణ,మర్రి కుమార్, పొడేండ్ల లక్ష్మణ్ యాదవ్, గంగాధర్, నర్సయ్య, రాకేష్, తిరు పతి, గంగారెడ్డి, నారాయణ తదితర యాదవ సంఘ సభ్యులూ పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వం అభయ హస్తం ఆరు గ్యారెంటీల అమలు దిశగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి వస్తున్న దరఖాస్తులన్నింటిని డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం కెళ్ళేడు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన హస్తం దరఖాస్తుల స్వీకరణ గ్రామసభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం ద్వారా వస్తున్న దరఖాస్తులన్నింటిని రోజువారీగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. పథకాలతో పాటుగా వచ్చే ఇతర దరకాస్తులను స్వీకరించాలని సూచించారు. రేషన్ కార్డు కొరకు సమర్పించిన దరకాస్తు రసీదులను కూడా స్వీకరించాలని, అదేవిధంగా దరఖాస్తుదారు కిరాయ ఇంట్లో నివాసం ఉంటున్నట్లయితే, వారు సమర్పించే దరఖాస్తు పై కిరాయి ఇంటిదారు అని నమోదు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం ప్రజా పాలన కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వారీగా వచ్చిన దరఖాస్తులు, ఎక్కువగా వచ్చిన దరఖాస్తుల వివరాలు మరియు కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మానకుండూర్ తహసీల్దార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

**- ఏఐఎస్ఎఫ్**

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ లను ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకి ఇవ్వాల్సిన దాదాపు 5 కోట్ల పైగా బకాయిలున్నాయని, ఫీజు బకాయిలు సరిగా విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడం ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు ఉండవని అన్నారు.

# అర్హతగల ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తు స్వీకరించాలి

## -ప్రజా పాలన ను పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలోని అర్హతగల ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.మంగళవారం ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ రైతు వేదికలో,ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. దరఖాస్తు దారులతో మాట్లాడారు. కౌంటర్ లను పరిశీలించి దరఖాస్తు అర్జీల స్వీకరణ విధానాన్ని పరిశీలించారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ డిసెంబర్ 28



న ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమం ఈ నెల జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.అధికారుల బృందాలు నిర్దేశిత షెడ్యూల్ మేరకు ప్రతి గ్రామ, వార్డులో ప్రజా పాలన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన అబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినందున అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు లు స్వీకరించాలని అధికారులకు చెప్పామన్నారు. మహిళలు, వృద్ధులు,వికలాంగుల కోసం ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేశామన్నారు. ఆరు గ్యారంటీ లు కోసం కాకుండా ఇతర సమస్యల పరిష్కారం కోసం వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించేందుకు జనరల్ కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తు దారుల సందేహాల నివృత్తి కి , దరఖాస్తు పూరించడం తో సహాయకారిగా ఉండేందుకు హెల్ప్ డెస్క్ కూడ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. అధికారులుసమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజాపా లన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. క్షేత్ర పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, ఎంపిడివో రమా దేవి తదితరులు పాల్గొన్నారు.




## అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన టీఆర్ఎస్ నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్ లో మృతి చెందిన పాకాల లచ్చవ్వ (53) అనే వృద్ధురాలు అంత్యక్రియలను బిఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచంద్ర ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించారు. మృతురాలు పాకాల లచ్చవ్వతో పాటు ఆమె భర్త సుబ్బారావులు కూలి పని చేసుకుంటూ చిన్న అద్దె జీవనం సాగిస్తున్నారు. సుబ్బారావుకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో సుబ్బారావు బార్య లచ్చవ్వ నే కూలి పని చేసుకుంటూ సుబ్బారావుని పోషిస్తుంది.సోమవారం తెల్లవారుజామున ఫిట్స్ రావడంతో లచ్చవ్వ మృతి చెందింది. లచ్చవ్వ మృతి విషయాలను హైదరాబాదులో ఉన్న ఆమె కొడుకులకు తెలియజేసినప్పటికీ వారు స్పందించనట్లు తెలిసింది. దీంతో మాజీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ నాయకులు గుండ్లపల్లి పూర్ణచందర్ నేతృత్వంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అక్కేనపెలి భాస్కర్, వార్డు ప్రజలు కలిసి మృతురాలు అంత్యక్రియలు నిర్వహించారు.

## టెక్స్ టైల్ పార్క్ మూసివేతకు యజమాన్యం నిర్ణయం

**సూర్య తంగళ్లపల్లి**



మండలంలోని సారం పెల్లి, బద్దెనపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ పార్కు ను దేశంలో బట్ట ఉత్పత్తి మార్కెట్ పూర్తిస్థాయిలో మాద్యం ఏర్పడిన కారణంగా వివిధ ప్రాంతాలలో టెక్స్ టైల్ రంగంలో సంక్షోభం ఏర్పడిందని ఏర్పడిందని, ఉత్పత్తి అయిన బట్ట విక్రయం లేనందున, కార్మికులకు ఉపాధి కల్పించలేకపోతున్నామని, నిరవధికంగా టెక్స్ టైల్ పార్కు ను బందు చేయాలని యజమానులు నిర్ణయించుకున్నట్టు టెక్స్ టైల్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్ తెలిపారు.

## స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో రమేష్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య రిజిష్టర్ లను తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో సమస్యల తెలుసుకున్నారు. విద్యా బోధన ఎలా ఉందని అడిగారు అనంతరం ప్రధానోపాధ్యాయులు అల్తాఫ్ అహ్మద్ తో మరో రెండు నెలల్లో 10వ తరగతి పరీక్షలు ఉండనున్న నేపథ్యం లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని 100% ఉత్తీర్ణత వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ను నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయమని, కబడ్డీ నియమ నిబంధనలు పాటిస్తూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ గెలుపు కోసం ప్రతి ఒక్క క్రీడాకారులు ఇష్టంతో ఆడాలని అన్నారు.ఈ కబడ్డీ క్రీడాకారుల ను చూస్తే నా చిన్నతనం గుర్తుకు వస్తుందని అన్నారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని కబడ్డీ పోటీలను ప్రారంభించారు.కబడ్డీ పోటీలో గెలుపొందిన విజేతలకు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి చేతుల మెమొంటో లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ సభ్యులు గెంట్యాల శ్రీనివాస్ ,దేవులపల్లి ప్రభాకర్,బొడ్డు నారాయణ, వంకాయల కార్తీక్,ఫిజికల్ డైరెక్టర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.



## గడువులోగా డిస్కౌంట్ చలాన్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

### -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



జిల్లాలో ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన భారీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ వాహనాలపై చలాన్లు పెండింగ్ ఉన్న వాహనదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడానికి ఇంకా 08 రోజులు మాత్రమే మిగిలి ఉందన్నారు ఈనెల 10వ తేదీ లోపు తమ వాహనాలపై ఉన్న చలాన్లు చెల్లించడం ద్వారా భారీ డిస్కౌంట్ పొందవచ్చని ఎస్పి వెల్లడించారు. ద్విచక్ర మరియు త్రి చక్ర వాహనలకు 80% శాతం రాయితీ,ఆర్టీసీ బస్సులు 90% శాతం రాయితీ, నాలుగు చక్రాల వాహనాలకు, లారీలకు, భారీ వాహనాలకు 60% శాతం రాయితీతో వాహనదారు తమ చలాన్ లను చెల్లించవచ్చని అఖిల్ మహాజన్ తెలిపారు.చెల్లింపులు అన్ని ఆన్ లైన్ ద్వారా చేసుకోవాలని, https://echallan.tspolice.gov.in/publicview వెబ్ సైట్ లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నారు. వాహనదారులు ఫోన్ పే, పే టీం ఏం, గూగుల్ పే లాంటి యూపీఐ ఆధారిత అప్లికేషన్లతో పాటు మీ సేవ,ఈ సేవ కేంద్రాల ద్వారా కూడా చెల్లింపులు జరపవచ్చని ఎస్పీ సూచించారు.



## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో భాగంగా విద్యార్థులు తరగతి వారిగా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. స్కూల్ డైరెక్టర్లు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి రాబోవు సంవత్సర పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మానాల మున్నూరు కాపు సంఘ కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల మానాల గ్రామంలోని మున్నూరు కాపు పెద్ద సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాండ్ల గంగాధర్, ప్రధాన ప్రధాన కార్యదర్శిగా పాలా గణేష్, ఉపాధ్యాక్షుడిగా తూం రాజేందర్, కోశాధికారిగా బాధనవేణి, చిన్నరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జక్కు మోహన్, తూం జలపతి,జక్కు వంశి, తో పాటు మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షల వెల్లువ

## - హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కొత్త సంవత్సరం ను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య, డిఆర్డిఓ నక్క శ్రీనివాస్, జిల్లా అడిట్ అధికారి స్వప్న, సిపిఓ పిబీ శ్రీనివాస చారి,జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, డిపిఆర్ఓ మామిండ్ల దశరథం, ఎస్సీ కార్పొరేషన్ ఈడి వినోద్, డి సి ఓ బుద్ధ నాయుడు, జిల్లా లేబర్ అధికారి రఫీ, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి మోహన్, జిల్లా



ఉపాధి కల్పన అధికారి రాఘ వేంద్ర , డి డబ్ల్యు ఓ లక్ష్మి రాజం, జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి,జిల్లా మైనారిటీ శాఖ ఓ ఎస్ డి సర్వర్ మియా, కలెక్టరెట్ పరిపాలన అధికారి రామ్ రెడ్డి ,కలెక్టరెట్ అధికారులు,సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి నీ కలిసి పుష్ప గుచ్చాలు , మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డోర్స్ అధ్వర్యంలో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి లతో కలిసి కేక్ కట్ చేశారు. జిల్లా అధికారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం మరింత ఉత్సాహంతో అధికారులు పనిచేసి ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా చూడాలన్నారు.

# ఇంటికి ఒకటే.... దరఖాస్తులు ఉచితం.

## - అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు.. - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రతీ ఇంటికి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని, ప్రతీ ఇంటికి ఒకటే దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం జగిత్యాల గ్రామీణ మండలంలోని హస్నాబా ద్, మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కోరుట్ల పట్టణ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో, కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాలలో భాగంగా లబ్దిదారుల నుండి దరఖాస్తు ఫారంలను స్వీకరిస్తున్న పద్ధతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి డిసెంబర్ 9 న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద వైద్య ఖర్చులకు 10 లక్షల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. మిగతా 5 గ్యారెంటీలకు గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు గ్రామాలు, పట్టణాల్లోని అర్హులైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి ప్రభుత్వమే ఉచితంగా గ్రామ పంచాయతి, మండల, మున్సిపల్ అధికారుల ద్వారా సరఫరా చేయడం జరుగుతున్నదని తెలిపారు. అట్టి దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు, అధార్ కార్డ్ జిరాక్స్ లు మాత్రమే జత చేసి అట్టి ఫారాన్ని పూర్తిగా నింపి కేటాయించబడిన కౌంటర్లలో సమర్పించాలని వివరించారు. గ్రామాలు, పట్టణాలు నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలోనే కాకుండా ఈ నెల 6 వరకు స్థానిక పంచాయతి కార్యదర్శులకు, మున్సిపల్ అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఇచ్చిన దరఖాస్తుకు రశీదు పొందాలని దరఖాస్తు దారులకు తెలిపారు. ఈ అంశాలకు సంబంధించిన దరఖాస్తులే కాకుండా రేషన్ కార్డు, భూ సమస్యలు, ఇతర ఎలాంటి సమస్యలైన దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్లలో అందజేయవచ్చని అన్నారు. ఈ ధరఖాస్తులన్నింటిని ఆన్ లైన్ లో పొందుపరిచి అర్హులైన లబ్దిదారులకు వంద రోజుల్లో లబ్ది చేకూరనున్నట్లు తెలిపారు. చిట్ట చివరి అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందించడానికి ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటికే గ్రామలు, పట్టణాల వారిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 190 టీం



లను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా సుమారు 2 లక్షల 85 వేల హౌజ్ హోల్డ్స్ ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 1లక్ష లక్ష 35 వేల 500 అప్లికేషన్లు పంపిణి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని దరఖాస్తు దారుడు ఇచ్చిన ధరఖాస్తునకు రశీదు అందజేయాలని అన్నారు. ఆయా ప్రాంతాలలో పరిశీలించిన కేంద్రాలలో ఆర్డిఓ రాజేశ్వర్, డి.పి.ఓ దేవరాజ్, మైనింగ్ సహాయ సంచాలకులు విజయ్ కుమార్ రాథోడ్, ఆర్ అండ్ బి ఈ.ఈ. శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు, ఆయా మండలాల ఎం.పి.డి.ఓలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి మున్సిపాలిటీ లోని 19వ వార్డు అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి గ్యారెంటీ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నా మని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను ప్రతిరోజు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీ కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సమర్పించడానికి వచ్చే ప్రజలకు దరఖాస్తు నమోదులో అవగాహన కల్పించడంతో పాటు సహకారాన్ని అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పెద్దపల్లిలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించి కార్పొరేట్ కు ధీటుగా విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి తమ పిల్లలని పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ప్రజలు దరఖాస్తులు సమర్పించిన తరువాత వారికి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో తెలియజేస్తూ అందిస్తున్న రశీదును కలెక్టర్ పరిశీలించి, సదరు రశీదును జాగ్రత్తగా భద్ర పర్చుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మునిసిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, మునిసిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సున్నితమైన ఎన్నికల వ్యయ నియోజకవర్గాలు, ప్రాంతాల గుర్తింపు

## - జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ ఏర్పాటు -జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాబోయే పార్లమెంట్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో చేసిన ఖర్చు, డబ్బు మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతకు సంబంధించిన సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలోని ఎన్నికల వ్యయ సున్నితమైన నియోజకవర్గాలు, ప్రాంతాలను గుర్తించటకు మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేల సత్పతి పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఇంటలిజెన్స్ కమిటీ



ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీలో జిల్లా రెవెన్యూ శాఖ తో పాటు, పోలీస్, ఐ.టి., జీఎస్టీ, బ్యాంకులకు చెందిన నిర్దేశిత అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. పైన తెలిపిన శాఖలకు చెందిన అధికారులు డిస్టిక్ ఇంటలిజెన్స్ కమిటీ లో సభ్యులుగా ఉండి గత అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఖర్చు చేసిన డబ్బు,మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతలు సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక ఏర్పాటు చేయాలన్నారు.ఆ నివేదిక ఆధారంగానే జిల్లాలోని సున్నితమైన వ్యయ అసెంబ్లీ నియోజకవర్గాలు, ప్రాంతాలను ఎన్నికల సంఘం గుర్తించి తదనుగుణంగానే, వాటిని ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు సజావుగా సాగేలా చూస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్వో పవన్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, ఏసిపి పి.కిష్టయ్య , ఇన్ కమ్ టాక్స్ అధికారి ఆర్. రాజేష్, .జీఎస్టీ అధికారి వి. మదనయ్య,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఎలక్షన్స్ డిటి లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సేవా పతకాలకు ఎంపికైన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోలీస్ సేవా పతకాలకు జగిత్యాల జిల్లా నుండి ఐదుగురు పోలీసులు ఎంపికయ్యారు. వీరిలో సంధాని జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ, ఆంజనేయులు మెట్ పల్లి ఏ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్నారు. రవీందర్ ఏఆర్ఎస్ఐ, కోరుట్ల పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, వెలగటూరు పిఎస్ నుండి హెడ్ కానిస్టేబుల్ బాహాదుర్ షా లు పోలీసు సేవా పథకాలకు ఎంపికైన వారిలో ఉన్నారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు గుర్తింపు దానంతటదే వస్తుందని అన్నారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలకు ఎంపిక కాబడిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# అధికారిక లాంచనాలతో జవాన్ అంత్యక్రియలు

## - పార్థివ దేవం పై పడి బోరున విలపించిన తల్లిదండ్రులు.. పార్థివ దేహాన్ని మోసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం జగ్గారావుపల్లికి చెందిన చాడ శివకృష్ణారెడ్డి రాజస్థాన్ లోని డీవోలి లో 6వ బెటాలియన్ లో డాక్యుమెంటరీ సెక్యూరిటీ గా విధులు నిర్వహిస్తున్న తరుణంలో ప్రమాదవ శాత్తు డిసెంబర్ 16న కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 1న మృతి చెందగా ఆయన మృతదేహాన్ని సీఐఎస్ఎఫ్ అధికారులు స్వగ్రామానికి తీసుకురాగా యువకులు కొదురు పాక వద్ద జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ గౌరవ వందనం చేశారు. బైక్ లతో ర్యాలీగా జగ్గారావు పల్లికి తీసుకురాగా తల్లి తండ్రులు శివ కృష్ణారెడ్డి మృతదేహంపై పడి బోరున విలపించారు. పార్థివ దేహాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.దహన సంస్కారాల కు గ్రామం నుండి గ్రామ చివరలోకి తీసుకెళ్లగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాసేపు శివకృష్ణారెడ్డి పార్థివ దేహాన్ని మోశారు.జైపూర్ నుండి పార్థివ దేహం తో వచ్చిన సిఐఎస్ఎఫ్ అధికారులు శివ కృష్ణ రెడ్డి యూనిఫామ్ ను జాతీయ జెండాను తల్లిదండ్రులకు అప్పజెప్పి అధికార లాంచనాలతో



అంత్యక్రియలు జరిపారు. కాసేపు గౌరవ వందనం చేశారు. బోయిన్పల్లి తాసిల్దార్ పుష్పలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ లు పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. జైపూర్ నుండి సిఐఎస్ఎఫ్ 6వ రిజర్వ్డ్ బెటాలియన్ అధికారులు సీనియర్ కమాండెంట్ నితినేష్ కుమార్, కమాండెంట్ ఏకే ఆశిష్ కుమార్ కుందన్, ఇన్స్పెక్టర్ కె రామచంద్రాలు వచ్చి అధికారుల లాంచనలతో దాహన సంస్కరణ చేశారు. డిపార్ట్మెంట్ తరఫున దహన సంస్కారాల కోసం 25 వేల రూపాయలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.





# రాయికల్ మండలం లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విస్తృత పర్యటన

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం లోని బోర్నపల్లి,భూపతి పూర్,రామాజి పేట్,వీరపూర్ గ్రామాల్లో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. బోర్న పల్లి గ్రామం లో ఇటీవల ఇల్లు కాలిపోయిన భారతపు లక్ష్మీనర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని అందించాలని,పూర్తిగా ఇల్లు కాలిపోవడంతో ఇల్లు మంజూరి కల్పించే అవకాశం ఇవ్వాలని సూచించారు.భూపతిపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డ్ దరఖాస్తులను పరిశీలించి,నూతన అప్లికేషన్ ఫామ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ నూతన రేషన్ కార్డు అప్లికేషన్ చేయించాలని



సూచించారు.బోర్నపల్లి గ్రామంలో ఫిల్టర్ బెడ్ పరిశీలించి,యంత్రాల మరమ్మతుల తోపాటు,శుద్ధిచేసి బోర్నపల్లి ప్రజలకు నీరు అందించాలని అధికారులకు సూచించారు.రామాజీపేట గ్రామం నుండి వీరాపూర్ గ్రామం మధ్యలో చెడిపోయిన రోడ్డు, కల్వర్ట్ లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రామాజీపేట వీరాపూర్,వీరాపూర్ నుండి రాయికల్ రోడ్స్ కల్వర్ట్ చెడిపోవడం,మరమ్మత్తులు చేపట్టకపోవడంతో వీరాపూర్ రామాజీపేట గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురికావడం జరుగుతుందని,రామాజీపేట్ నుండి వీరాపూర్, వీరాపూర్ నుండి రాయికల్ రెన్యువల్ బ్రిడ్జి మంజూరు కావడం టెండర్ కూడా జరిగిందని, పైప్ కల్వర్టు స్థానాన వెంట్ క్వాజ్వేల్ ప్రపోజ్ చేయాల్సిన ఆవశ్యకత ఉంది అని,వెంట్ క్వాజ్వేల్ ఫ్లడ్ డ్యామేజ్ కింద ప్రతిపాదించారో ప్రభుత్వం పెండింగ్ ఉంది మంజూరు చేయించే ప్రయత్నం చేస్తాం అన్నారు.జనవరి చివరిలోగా కోటి రూపాయల పైన మంజూరు ఉన్నది జనవరి చివరిలోగా పూర్తి చేయడం జరుగుతుందని,వేసవి కాలం లోపల కొత్త వంతెన నిర్మాణం చేసుకొని భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడడం జరుగుతుందని అన్నారు.

## జెడ్పీ చైర్ పర్సన్ ను కలిసిన స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ స్వర్ణకార సంఘం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ను మంగళవారం జిల్లా పరిషత్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ప్రమాణస్వీకారం మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.



## జెడ్పీ చైర్ పర్సన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేశ్ ను అధికారులు మంగళవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాంమోహన్ రావు, జెడ్పీ సీఈఓ రఘువరణ్, పి ఆర్ ఈ ఈ రెహ్మాన్, డి ఈ మిలింద్, డి ఆర్ డి వో పి.డి నరేష్,రిటైర్డ్ ఉద్యోగులు జిల్లా పరిషత్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం సచివాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మీ సారధ్యంలో రాష్ట్రంతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని సీఎంకు ఆయన తెలిపారు

## సుల్తానాబాద్ లోకల్ ఆటో డ్రైవర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణ లోకల్ ఆటో డ్రైవర్ల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు ఎలగందుల నాంపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా గుర్రం రాజయ్య గౌడ్, అధ్యక్షుడుగా పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పల్లె వినయ్, సౌతకారి దివాకర్, ప్రధాన కార్యదర్శిగా దండుగుల ఐలయ్య, సహాయ కార్యదర్శిగా రౌతు వెంకటేష్, కోశాధికారిగా దేశెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులుగా ఆసంపల్లి అజయ్, అహ్మద్ పాష, పల్లె వంశీ దున్నపోతుల కృష్ణ, దున్నపోతుల రాజేందర్, కోట లక్ష్మణ్, బాల్దారపు మల్లేష్, గిరుగుల లక్ష్మణ్, న్యాతరి రాజేందర్, మహేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు సమస్యలను పరిష్కరిస్తానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. గౌరవ అధ్యక్షులు గుర్రం రాజన్న గౌడ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ లోకల్ ఆటో డ్రైవర్ల సంఘానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్ నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి అభినందించారు.

## ప్రజా పాలన దరఖాస్తులకు విశేష స్పందన

**సూర్య , ఇల్లందకుంట**

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీల వాగ్దానాల అమలులో భాగంగా మంగళవారం సిరిసేడు, రాచపల్లి, సీతంపేట, శ్రీరాములపల్లిలలో ప్రజాపాలన దరఖాస్తులకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తహసిల్దార్ వాణి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల అమలు కొరకై లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని , ఈ కార్యక్రమం గత నెల 28 నుండి ప్రారంభమైందని జనవరి 6వ తేదీతో ముగుస్తుందని కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాణి,, ఏవో రజిత, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు ,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం వినయ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కోరేపు వెంకటేష్ నక్క అనిల్ ప్రశాంత్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బావు రవి43అనే యువకుడు గత కొంత కాలంగా మద్యానికి బానిసై ఆరోగ్యం క్షీణించటం తో పలు హాస్పిటల్ లో చుపించుకొన్న ఆరోగ్యం నయం కాకపోవటంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడు.మృతునికి ఇద్దరు కొడుకులు.మృతుని భార్య బావు లక్ష్మి పిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్ ఐ శ్యామ్ రాజ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పాలన కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలం లోని ఎండపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎం డి బషీర్ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీలో,ఉచిత బస్సు ప్రయాణం,ఆరోగ్య శ్రీ వంటి హామీలను ప్రభుత్వం అమలుచేసిందని ,దరఖాస్తుదారుల నుండ ి అధికారులు పూర్తి సమాచారం తీసుకొని దానికి తగిన విధంగా దరఖాస్తును పూరించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అధికారులు ప్రజలకు సహకరిం చాలనిఅన్నారు. ప్రభుత్వపథకాలుఅందరికీ ఖచ్చితంగా అందుతాయని ఎండి బషీర్ అన్నారు.

## మాడంపల్లి గ్రామానికి చేరిన అయోధ్య రామయ్య అక్షింతలు..

**సూర్య మల్యాల**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్య రామయ్య అక్షంతలు మంగళవారం మాడంపల్లి గ్రామంలోకి వచ్చాయి. వాటిని గ్రామస్తులు డప్పు చప్పుళ్ల తో రామయ్య తలంబ్రాలు తలపై పెట్టుకుని ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగ మహేశ్వరి రవి వర్మ ముదిగంటిరాజు రెడ్డి కొక్కెర మల్లేష్ యాదవ్ లతో పాటు గ్రామస్తులు మాట్లాడుతూ పవిత్ర అయోధ్య రామాలయం నుంచి అక్షంతలుతమ గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి రజిత కొండాల్ రెడ్డి గుర్రం సురేష్ లక్ష్మణ్ శ్రీకాంత్ మల్లేష్ నరేష్ మోహన్ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఇంటికి చేరిన రామయ్య అక్షింతలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో ఇంటింటా అయోధ్య రామయ్య వారి అక్షింతలు మంగళవారం ఉదయం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ ఇంటికి చేరుకున్నాయి. చంద్రశేఖర్ గౌడ్ - మాధవి దంపతులు రాముల వారి అక్షింతలు స్వీకరించారు

## ధర్మారం గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం లోని ధర్మారం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ని మంగళవారం ఎన్నుకున్నట్లు గ్రామ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా నూతనంగా ఏర్పడిన గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పోతర్ల బుచ్చన్న క్యాషియర్ లక్కడి రాజ్ కుమార్, కమిటీ సభ్యులు మైపాల్ రాజారెడ్డి గజేందర్ నవీన్ బాబా లు ఎన్నిక ఐయ్యారు.

## శాశ్వత సదరం సర్టిఫికెట్ ఉన్నవారు మళ్లీ సదరం క్యాంపుకు హాజరు కానవసరం లేదు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి....**

జిల్లాలోని దివ్యాంగులు శాశ్వత సదరం సర్టిఫికెట్ ఉన్నవారు మళ్లీ సదరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసి హాజరు కావాల్సిన అవసరం లేదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ తెలిపారు. జిల్లాలోని అర్హత గల దివ్యాంగులు క్రొత్తగా మొదటిసారి సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, గతంలో తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు మాత్రమే మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని సదరం క్యాంపుకు హాజరు కావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ తెలిపారు.

## కలెక్టరేట్ తో పాటు రామగుండం మునిసిపల్ కార్యాలయంలో 8న ప్రజావాణి నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జనవరి 8న సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు రామగుండం మునిసిపల్ కార్యాలయంలో రెండు చోట్ల ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్రంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రంలో, రామగుండం మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలుపుతూ అర్జీలను సమర్పించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు కలెక్టరేట్ లో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో రామ గుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని అధికారులు మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించు ప్రజావాణి కార్యక్రమంలో జనవరి 8న ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.

# సనాతన ధర్మవిజయం శ్రీరామ మందిర నిర్మాణం.

## - ఘనంగా శ్రీరామ అక్షింతల ఎదుర్కోలు పంపిణీ

**సూర్య,రాయికల్**

అయోధ్య తీర్థ క్షేత్ర సమితి రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పన్నెండు కౌన్సిల్ ఏరియాలో గల భక్తులు అయోధ్య నుండి వచ్చిన శ్రీరామ అక్షితలను హనుమాన్ దేవాలయం నుండి శివాజీ విగ్రహం విగ్రహం వరకు మేళతాళాలు, డిజే చప్పుల్లు, శ్రీరామ సంకీర్తనలతో మహిళామూర్తుల మంగళహారతులతో, విజ్ డమ్, విశ్వశాంతి విద్యార్థుల కోలాట నృత్యాలతో జై శ్రీరామ్ నినాదాలతో ఘనంగా శ్రీరామ అక్షింతలను ఎదుర్కొన్నారు. ర్యాలీకి ముందుగా అయోధ్య ఆహ్వాన పత్రం శ్రీరాముని ఫోటో ను తీర్థ క్షేత్ర సమితి పక్షాన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల ప్రతినిధులు ఆవిష్కరించారు. రోడ్డు పొడవునా శ్రీరామ జయ రామ జయజయ రామ నామ సంకీర్తన చేసారు. శివాజీ విగ్రహం నుండి ఎవరి వార్డుకు వారు



తీర్థక్షేత్ర సమితి వారు వెళ్ళి గడపగడపకు అక్షింతల పంపిణీ చేసారు. వందలాది మంది భక్తులతో రాయికల్ పట్టణం మరో అయోధ్య మయమైనట్లుగా వాతావరణం తయారయింది. ఈ సందర్భంగా శ్రీ రామ తీర్థ క్షేత్ర సమితి వారు మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి వేలాది మంది కరసేవ చేసారని, 500 సంవత్సరాలుగా శ్రీరామ మందిర నిర్మాణానికై లక్షలాది మంది రామభక్తులు, కరసేవకులు ప్రాణత్యాగం చేసారని, ఏళ్ళ తరబడి, నెలల తరబడి జైలు జీవితం గడిపారని అన్నారు. ఎనలేని పోరాటాలు చేసారని వారందరి త్యాగాల ఫలితమని ఈ భవ్యదివ్య మందిర నిర్మాణమని అన్నారు. 500 సంవత్సరాలకు పైగా నానుతూ వస్తున్న సమస్య సుప్రీం కోర్టు ద్వారా పరిష్కారమై హిందువుల కల సాకారమవుతున్న తరుణం వర్ణింపరానిదని, ఈ భవ్యమైన పండుగ ప్రస్తుతం మన కళ్ళముందర సాకారం కావడం సనాతన ధర్మ విజయమని ఇది మన కళ్ళతో చూడటం ఎన్నో జన్మల పుణ్యఫల మని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అన్ని పార్టీల ప్రతినిధులు, అన్ని కులాలవారు, వందలాది ప్రజలు, శ్రీరామ భక్తులు, శ్రేయోభిలాషులు, శ్రీరామ తీర్థ క్షేత్ర సమితి బాధ్యులు, సంఘ వివిధ క్షేత్రాల బాధ్యులు, విజ్ డమ్, విశ్వశాంతి పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పాలననూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య,మెట్ పల్లి**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అన్నారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసం వద్ద మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో బీఆర్ఎస్ నాయకుల చేతులలో ప్రజలు మోసపోయారని మండి పడ్డారు. గడిచిన కాలంలో బీఆర్ఎస్ నాయకులు భూకబ్జాలు చేశారని వాటిని వెలికితిసి, నష్టపోయినవారికి న్యాయం చేస్తామని అన్నారు. ఎవరైనా నష్టపోయిన వారు ఉంటే మమ్మల్ని సంప్రదించాలని కోరారు. ఖాది భూములు గురించి కూడా వెలికి చేస్తామని, ఏటువంటి పదవికైనా పరిమిత కాలం ఉంటుందనీ, ఏ పదవి కూడా జీవిత కాలం ఉండదని ఒకవేళ ఎక్కడైనా నియమాలు ఉంటే తెలపాలని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇదివరకే కలిసి చర్చించామని, మళ్లీ కలిసి చర్చిస్తామని అన్నారు. దీనిపై కోర్టు ద్వారా కూడా విచారణ చేపడతామని ఏ పదవి అయినా కొంతకాలం మాత్రమే ఉంటుంది కానీ ఖాదీ బోర్డు చైర్మన్ జీవిత కాలం ఉండటం విడ్డూరమని అన్నారు. ఇప్పుడున్న చైర్మన్ అతనే రాజీనామా చేయాలని చేసిన వెంటనే దానిని పద్మశాలిలకు కేటాయిస్తామని. మున్సిపల్ లో కూడా ఎన్నో అవకతవకలు జరిగాయని వాటిని కూడా వెలికి తీసి మీడియా ముందు రుజువులతో సహా ఉంచుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సురభి అశోక్, రైస్, ప్రణయ్, గోపినవేని తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజ్జన్న.

**సూర్య ఓదెల**



ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలో మంగళవారం రోజు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్యే విజయ రమణారావు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కు ముందు శ్రీమతి సోనియా గాంధీ ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చాలా సంతోషదాయకమని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల కు పెంపు గ్యారెంటీల ను అమలు చేస్తున్నామని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇండ్లు లేని వారికి ఇచ్చిన హామీని మేరకు ఐదు లక్షల రూపాయల సహాయం అమలు చేస్తామని ఆయన తెలిపారు. త్వరలో కొత్త రేషన్ కార్డులను ఇస్తామని, అభయహస్తం దరఖాస్తులు అందరూ చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ,ఎంపీడీవో సత్తయ్య, వ్యవసాయ శాఖ అధికారి, గ్రామ సర్పంచ్ అంకం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, ఎంపీటీసీ రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరు సమ్మిరెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజనీకాంత్ ,పడాల రాజు, బోడకుంట శంకర్, సాగర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సంతోష్, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నేను ఉన్నా

**-కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు**

**సూర్య-గోదావరిఖని:**



ప్రభుత్వం-ప్రజలకు మధ్య వారధి రామగుండం నగరపాలక సంస్థ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు నిలుస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో ప్రధాన భూమిక పోషించడం పట్ల ఆ డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి 25వ డివిజన్ లోని ఆర్టీసీ కాలనీలో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అందించాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా కార్పొరేటర్ గా తాను ఉన్నానని, 25వ డివిజన్ పరిధిలోని నిరుపేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందకపోతే ప్రభుత్వాన్ని నిలదీస్తానని చెప్పారు. ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీల కు సంబంధించిన పథకాల విషయంలో ప్రజలు ఎవరూ కూడా మధ్యవర్తుల, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఏమైనా అనుమానాలు, అపోహలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, దేవకంట, సీఈవో ఊర్మిళ, ఆర్ పి లు సునీత, వనజ తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. మంథని ఎంపీపీ

**సూర్య మంథని**



మంథని మండలం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొండా శంకర్ అధికారులతో కలసి మండలంలోని అరేంద, మల్లారం,బిట్టుపల్లి, గద్దలపల్లి, పుట్టపాక, నగరంపల్లి, పోతారం, ఉప్పట్ల, గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రజల వద్ద నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని గృహజ్యోతి, ఇందిరమ్మ ఇ%శీ%డ్లు, గృహలక్ష్మి, చేయూత మహాలక్ష్మి, 500గ్యాస్, పథకాలతో ప్రజల కల ఈ ప్రభుత్వం లో నెరవేరుతుందని ఎంపీపీ కొండ శంకర్ అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, ఎమ్మార్వో రాజయ్య ,ఎస్సై కిరణ్ కుమార్, ఆర్ఐ రాజిరెడ్డి, ఎంపిఓ ఆసిఫ్, ఏపీఓ శ్రీకాంత్,సదానందం మరియు అన్ని శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, అధిక సంఖ్యలో ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

### అభయహస్తం కోసం ఉద్యమ కారుల ధరఖాస్తు

**సూర్య, చొప్పదండి**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాల్లో బాగంగా ప్రజల నుండి ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తు లు స్వీకరిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ఉద్యమ కారులు దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణా ఉద్యమంలో నిరంతరంగా పాల్గొని పలు మార్లు అరెస్ట్ కావడంతో పాటు కేసులు నమోదయిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా ఉద్యమ కారుల కు ఇంటి స్థలం కేటాయింపు పతకం కోసం చొప్పదండి పట్టణం లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆరెళ్ళి చంద్రశేఖర్ గౌడ్,నలమాచు రామకృష్ణ, సీపెల్లి గంగయ్య లు చొప్పదండి పురపాలక కమీషనర్ పి. శాంతి కుమార్ కు ప్రజాపాలన కార్యక్రమంలో నేరుగా దరకాస్తును అందజేశారు.

### రెండో రోజు కొనసాగిన రాముల వారి అక్షింతల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



అయోధ్య శ్రీరామచంద్రుడి దేవాలయంకి చెందిన అక్షింతల పంపిణీ కార్యక్రమం రెండో రోజు మంగళవారం హుజురాబాద్ పట్టణంలో కొనసాగింది. ఈ అక్షింతలను పట్టణంలోని అన్ని వార్డుల్లో బిజెపి వి.హెచ్.పి భజరంగదళ్, ఇతర భక్తులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 22వ తేదీ రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులు చేయాల్సిన కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగిశెట్టి రాజు, పలువురు బిజెపి మహిళా కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



### మూడో రోజు ప్రజా పాలనకు 7009 దరఖాస్తులు

**- ప్రత్యేక అధికారి పద్మావతి**

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమంలో మూడో రోజు మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ప్రజల నుండి 7009 దరఖాస్తులు వచ్చినట్లు హుజురాబాద్ ప్రజా పాలన ప్రత్యేక అధికారి పద్మావతి తెలిపారు. హుజురాబాద్ పట్టణంలోని 30 వార్డుల్లో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించడం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలు ఈనెల ఆరో తేదీ వరకు దరఖాస్తులు ఇవ్వవచ్చని ఆమె తెలిపారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలలో లబ్ది పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, కమిషనర్ సల్వాది సమ్మయ్య, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మత సామరస్యానికి ప్రతిక సర్పంచ్ మంజూర్

**-అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లొంక కేసారం గ్రామానికి అయోధ్య రామ మందిరం నుంచి తీసుకువచ్చిన రాములవారి అక్షింతలు సర్పంచ్ ఎండి మంజూర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి కల్వచర్ల వేణుగోపాల స్వామి ఆలయం నుండి లోంక కేసారం గ్రామంలోని హనుమాన్ ఆలయం వరకు శోభయాత్ర గా వెళ్లి,హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఇంటింటికి పంపిణీ చేశారు.ఎండి మంజూర్ సర్పంచ్ గా లొంక కేసారం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మండలంలోని హిందూ దేవాలయాల అభివృద్ధి కోసం తనవంతు సహాయం చేయడం జరిగింది.ఈ క్రమంలోనే గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాములవారి తలంబ్రాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాల కార్మికులు లేకుండా చూద్దాం

## -ఏసిపి చిలుకూరి వెంకటేశ్వర్లు

**సూర్య-గోదావరిఖని:**
సమాజంలో బాల కార్మికులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి ఏడాది లాగానే ఈనెల 31వ తేదీ వరకు జరిగే ఆపరేషన్ స్మైల్ -10 విజయవంతం చేయాలని ఆపరేషన్ స్మైల్ ఇంచార్జ్ ఏసీపీ చిలుకూరి వెంకటేశ్వర్లు ఆయా ప్రభుత్వ శాఖల అధికారులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాలతో రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాల్లోకి ఎగిరేస్తే ఆకాశాన్ని అందుకున్నంత సంతోషం.. అందనంత దూరంలో ఉన్న చందమామతో ఆడుకోవాలనే అల్లరి చేసే బాల్య జీవితం అనుభవించటం ప్రతి ఒక్క పౌరుని హక్కు అని గుర్తు చేశారు. మానసికంగా, శారీరకంగా, సామాజికంగా, నైతికంగా అమూల్యమైన బాల్యాన్ని హరించి వేసి పిల్లలతో పనులు చేయించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. క్షణికావేషంలో కొంతమంది పిల్లలు తీసుకునే తొందరపాటు నిర్ణయాల వల్ల తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనులు చేయిస్తూ వారి బాల్యాన్ని బుగ్గిపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి, తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించాలని సూచించారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098, 112 నెంబర్ల పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా నలుగురు సిబ్బంది, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో నెల రోజుల పాటు రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని కోరారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాల కార్మిక నిర్మూలన శాఖ, బాలల సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటుగా బాల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ లు శ్రీధర్, వహీద్, జిల్లా సంక్షేమ అధికారులు రవూఫ్ ఖాన్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం.

**- ఆరు గ్యారంటీ ల అమలుకు కట్టుబడి ఉంటాం**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమం కోసమే ప్రజా పాలన అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు,వృద్ధులకు, వికలాంగుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీములను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,సర్పంచ్ శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్,పెంతల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేశ్,సదానందం,ఎంపీడీవో రామకృష్ణ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లద్నాపూర్ గ్రామం లోని శ్రీ మహాలక్ష్మి వైన్స్ లో చోరీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ లోని శ్రీ మహాలక్ష్మీ వైన్స్ లో మంగళవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. షాప్ నిర్వాహకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 10 గంటల సమయంలో షాపును మూసివేసి ఇంటికి వెళ్లారు. మంగళవారం ఉదయం షాపు తెరిచేందుకు వచ్చిన నిర్వాహకులకు షాప్ షట్టర్ తాళం పగలగొట్టి ఉండడం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పలు ఆధారాలను సేకరించారు. షాపులో ఉన్న సుమారు రూ 98 వేలు చోరీకి గురైనట్లు నిర్వాహకులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కటికే రవి ప్రసాద్ తెలిపారు.

**మరో వైన్ షాపులో చోరీకి యత్నం...**

రామగిరి మండలం పన్నూరులోని రామగిరి వైన్స్ లో మంగళవారం తెల్లవారుజామున చోరీ చేసేందుకు దుండగులు యత్ని%శీ%చారు. లద్నాపూర్ లోని శ్రీమహాలక్ష్మి వైన్స్ లో చోరీ చేయడానిక%శీ%టే ముందు రామగిరి వైన్స్ లో సదరు దుండగులు చోరీ చేసేందుకు యత్నించినట్లు సిసి కెమెరాల్లో రికార్డు అయింది. వైన్ షాపులో చోరీకి పాల్పడిన దుండగుల కోసం ప్రాథమికంగా లభించిన సాక్షాదారాలతో పోలీసులు ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు.

# జెట్టి మల్లయ్య చూపు సజీవం



**సూర్య-గోదావరిఖని:**
అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత జెట్టి మల్లయ్య మరణించినప్పటికీ ఆయన చూపు మాత్రం సజీవమే అని చెప్పుకోవచ్చు. పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు జెట్టి మల్లయ్య (75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి కే.ఎస్.వాసు విజ్ఞప్తి మేరకు మల్లయ్య కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ రఘు మల్లయ్య నేత్రాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు. ఆనంతరం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ నేత్రదాత మల్లయ్యకు నివాళులర్పించారు.

# పరామర్శ

**సూర్య కోనరావుపేట**

కొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన యశోద నారాయణ అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం బాధిత కుటుంబసభ్యులును ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.వీరి వెంట మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,నాయకులు కచ్చకాయల ఎల్లయ్య,లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేత

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం నుస్తులపుర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉల్లెంగుల సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగుల నవీన్ అందజేశారు.ట్రస్ట్ వారికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల సన్నాహక సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 4 వ తేదీన హైదరాబాద్ లో బి. ఆర్. ఎస్. పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశం సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి. ఆర్. ఎస్. పార్టీ ముఖ్య నాయకులు మంగళవారం కరీంనగర్ లోని మాజీ మంత్రి , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మీ సేవ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జడ్పి కోఆప్షన్ సభ్యుడు జమీల్, కరీంనగర్ రూరల్ ఎంపీపీ లక్ష్మయ్య, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి పార్టీల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సుంకిశాల సంపత్ రావు , రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# మాఘఅమవాస్య జాతరను ఘనంగా నిర్వహించాలి

**- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలి. - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- మామిడిపల్లి ఆలయంలో జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి సమన్వయ సమావేశానికి హాజరు**

**సూర్య కోనరావుపేట**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 9న జరిగే మాఘ అమవాస్య జాతరను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి ఆలయ ఆవరణలో మాఘ అమవాస్య జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించగా జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి సమావేశానికి హాజరైనారు. ముందుగా అర్చకులు వేదామంత్రోచ్చరణాలతో వారికి ఘన స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో పూజలు చేయగా, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికలో ఆయా శాఖ



అధికారులు జాతరకు వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలను, ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అత్యంత పురాతన దేవాలయంలో అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలలో భాగంగా మాఘ అమవాస్యను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. రాములగుట్ట క్షేత్రాన్ని ఆధ్యాత్మిక భావన కలిగేలా అధికారులు చూడాలని వివరించారు. అంతేకాకుండా వివిధ జిల్లాల నుండి సుమారు 20వేల నుంచి 30 వేల వరకు భక్తులు రానున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రధానంగా ఆలయ ఆవరణలో సీసీ కెమెరాలు, పారిశుధ్యం, బారికెడ్లు, మంచినీటి సరఫరా, ప్రజాఆరోగ్యం, పోలీసు బందోబస్తు, బస్ సౌకర్యం, చెట్ల క్రింద చదును, తాత్కాలిక మరుగుదొడ్లు వంటి వసతులను ఆయా శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ తహసీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఎంపీపీ ఎదరుగట్ల చంద్రయ్య గౌడ్, ఎంపీడీవో రామకృష్ణ, ఆలయ సూపరిండెంట్ శ్రీరాములు, ఆలయ ఇన్చార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, అర్చకులు కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ అధ్యక్షురాలు షర్మిల ను కలిసిన జిల్లా అధ్యక్షుడు చెదలు

**సూర్య - కథలాపూర్**



వైఎస్సార్ సీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ను కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపినట్టు జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని లోటస్ ఫండ్ లో కలిసి కాంగ్రెస్ పార్టీ లో విలీనంపై మంతనాలు చేశామని, ఎల్లుండి హస్తినలో కాంగ్రెస్ పార్టీ లో చేరాడానికి ఆమెతో కలిసి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలవనున్నట్లు ఫోన్ తెలిపారు.

## సెంటినరీ కాలనీ లో డివైడర్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి

**-రూ.34 కోట్లు నిధుల కేటాయింపు -పనులు ప్రారంభం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటుకు పనులు ప్రారంభం అయ్యాయి. పెద్దపల్లి నుండి మంథని ప్రధాన రహదారిలో కలవచర్ల నుండి రత్నాపూర్ వరకు, రత్నాపూర్ నుండి ఆదివారం పేట వరకు డబల్ రోడ్డు నిర్మాణం జరగలేదు. దీనికి గాను రూ. 34 కోట్ల నిధులు కేటాయించారు. కలవచర్ల నుండి సెంటినరీ కాలనీ నుంచి రత్నాపూర్ వద్ద ఆగిపోయిన రోడ్డు వరకు మధ్యలో డివైడర్ నిర్మించనున్నారు. రోడ్డు మధ్య డివైడర్ ఏర్పాటు చేసి రెండు వైపుల 7 మీటర్ల చొప్పున డబల్ రోడ్డు వేయనున్నారు. దీనికి తోడు పెద్దపల్లి నుండి మంథని మధ్య 7 మీటర్లు వేసిన రోడ్డును మరో 3 మీటర్లు పెంచనున్నారు. ఈ పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని ఆర్ అండ్ బి ఇంచార్జ్ ఈఈ సి.రాములు తెలిపారు.

## పెట్రోల్ బంకులకు పోటెత్తిన వాహనదారులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ వాహన చట్టాన్ని వ్యతిరేకిస్తూ పెట్రోల్ ట్యాంకర్ యజమానులు,డ్రైవర్ లు సమ్మె బాట పట్టిన నేపథ్యంలో ఒక్కసారిగా పెట్రోల్ డీజిల్ కోసం వందలాది వాహనాలు పెట్రోల్ బంకులకు చేరుకున్నాయి. పలు పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ లేకపోవడంతో నో స్టాక్ బోర్డు లు దర్శనమిచ్చాయి. దీంతో అధికారులు ట్యాంకర్ యాజమానులు డ్రైవర్లతో చర్చలు జరిపి సమ్మె విరమింపచేశారు. మంగళవారం అర్ధరాత్రి ట్యాంకర్లు పెట్రోల్, డీజిల్ నింపుకొని బంకులకు చేరుతాయని ఇంధన కొరత లేదని వాహనదారులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

## పన్నూర్, బేగంపేట గ్రామాలలో ప్రజా పరిపాలన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూర్, బేగంపేట గ్రామాల్లో మంగళవారం ప్రజా పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని తహసీల్దార్ బోర్కర్ రాంచందర్ రావు, ఎంపీడీఓ ఇనుముల రమేష్, పన్నూరు,బేగంపేట సర్పంచులు అల్లం పద్మతిరుపతి, బుర్ర పద్మ శంకర్ గౌడ్, ఎంపీటీసీ చిందం మహేష్ తో కలిసి రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అభయ హస్తం పథకం కింద గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, గృహలక్ష్మి,గృహ జ్యోతి, చేయూత సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ, స్పెషల్ ఆఫీసర్ , డిప్యూటీ తహసీల్దార్ రమేష్, ఎంపివో కాటం భాస్కర్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, ఎంపీటీసీ మారగోని కరుణ కుమారస్వామి,ఎపిఎం స్వరూప, రాణి, సూపర్వైజర్ రజిత, ఉప సర్పంచులు చంటి,శ్రీనివాస,గ్రామాల కార్యదర్శి లు, వార్డ్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు ,ఆశావర్కర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు %ు% అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చేసిన పనులకు ప్రొసిడింగ్ ఇస్తామని మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే

**- బి ఆర్ ఎస్ పార్టీకి మాజీ సర్పంచు గంగా భూమయ్య రాజీనామా**

**- మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్,జెడ్పీటీసీ లు మోసం చేశారు**

**సూర్య- కథలాపూర్**



పనులు చేస్తే ప్రొసీడింగు లు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే రమేశ్ బాబు చెప్పడం తో పనులు పూర్తి చేశానని ఇప్పటికీ ప్రొసీడింగులు ఇవ్వలేదని తుర్తి గ్రామ మాజీ సర్పంచు మట్కం గంగ భూమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రమేశ్ బాబు పనులు చెయ్యమని చెప్పడంతో నా పదవి కాలం 2018 సంవత్సరం నుండి గ్రామంలో రెండు సిసి రోడ్లు రూ.4 లక్షలు,హైమాస్ లైటు కు రూ.1.50 లక్షలు , పాఠశాల లో పాత బోరు మరమ్మత్తు కు లక్ష, అంగన్ వాడి భవన మిగులు పనులకు మూడు లక్షలతో అప్పులు చేసి పనులు పూర్తి చేసిన నాకు ప్రొసిడింగు ఇవ్వలేదని, పార్టీ కి ఎన్నో సంవత్సరాల నుండి నమ్మకంగా పని చేశానని తెలిపారు.పేదవాడినైన నేను అప్పులు తెచ్చి పనులు చేశానని మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి, జెడ్పీటీసీ నాగం భూమయ్యల వద్ద చాలా సార్లు మొర పెట్టకున్నా వారు స్పందించలేదని పేర్కొన్నారు. అందుకే పార్టీ కి రాజీనామా లేఖ ను మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గడీల గంగా ప్రసాద్ కు అందజేస్తున్నానని చెప్పారు .

## జాబితాపూర్ సర్పంచ్ సస్పెండ్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ సర్పంచ్ ఏ మమత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనుల్లో నిధుల దుర్వినియోగం జరిగిందని అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి నిధుల దుర్వినియోగం జరిగినట్టు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేశారు.

## పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు



**సూర్య హుజురాబాద్**

ట్యాంకర్ల డ్రైవర్లు ధర్నా చేస్తున్నారని, పెట్రోల్, డీజిల్ సక్రమంగా దొరకదని ప్రచారం జరగడంతో మంగళవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ కోసం వాహనదారులు బారులు తీరారు. ధర్నాను విరమించినట్లు స్పష్టంగా పౌరసరఫరాల అధికారులు వెల్లడించినప్పటికీ రాత్రి వరకూ బంకుల వద్ద ద్విచక్ర, భారీ, ఇతర వాహనదారులు చేరుకుని ఆందోళనకు దిగారు. ద్విచక్రవాహనదారులకు బంకుల యజమానులకు వాగ్వాదం జరుగుతుంది .

## తప్పిపోయిన వృద్ధుడు శవమై ...

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలం కేశవపట్నంలో బండారి భూమయ్య (80)అనే వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. 15రోజుల క్రితం మతిస్థిమితం సరిగా లేక ఇంట్లో నుండి వెళ్లిన భూమయ్య సోమవారం జీయర్ స్వామి గుడి వెనకాల గల చెట్ల పొదల్లో శవమై కనిపించాడు. అటుగా వెళ్లిన స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు కుళ్లిపోయిన స్థితిలో ఉన్న శవాన్ని తను వేసుకున్న బట్టల ద్వారా గుర్తించి అది భూమయ్యనే అని నిర్ధారించారు వెంటనే పోలీసులకు సమాచారం తెలపగా ఘటన స్థలానికి చేరుకున్న కేశపట్నం ఎస్సై పాకాల లక్ష్మణ్ రెడ్డి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు హిమ్మత్ నగర్ లో ప్రజా పాలన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం జరుగుతుందని మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మ్యాక వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను వినియోగించుకోవాలని, దరఖాస్తుదారుల వద్ద గల దరఖాస్తులను పరిశీలించి ఎక్కడ తప్పులు దొర్లకుండా ఫారాలను పూరించే విధంగా ఎంపీవో ప్రభాకర్, పంచాయతీరాజ్ ఏఈ రాంబాబు అధికారులను చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంగిడి రాధా, ఉప సర్పంచ్ గెల్లు రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్ బదిలీ

**-ఇంఛార్జి సిఅండ్ఎండి గా బలరాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో 01-01-2015 వ సంవత్సరం నుండి 31-12-2023( 9 సంవత్సరాలు) సుదీర్ఘంగా పనిచేసిన సిఅండ్ఎండి నడిమెట్ల శ్రీధర్ ని బదిలీ చేస్తు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంచార్జి సిఅండ్ఎండి గా సంస్థ లో పనిచేసే డైరెక్టర్(పా) బలరాం ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.